ప్రతిపక్షం

www.prathipaksham.in

శుక్రవారం 24.10.2025 | Published from: Hyderabad | సంపుటి: 18 సంచిక: 213 పేజీలు:12 వెల రూ. 5/-

@prathipaksham | prathipaksham tv telugu

న్యూజీలాండ్ పై వుమెనిండియా గెలుపు 12

రౌడీ షీటర్‌కి కాంగ్రెస్ టిక్కెట్టా!!

- నగరంలో శాంతిభద్రతలు క్షీణించాయి
- ప్రభుత్వం పట్ల ప్రజలలో వ్యతిరేకత ఉంది
- కాంగ్రెస్ వైఫల్యాలను ప్రచారం చేయాలి
- వారి పరిపాలనలో తెలంగాణ ఆగమవుతున్నది
- తెలంగాణ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దిగజారింది
- రాష్ట్రాన్ని కాపాడుకోవలసిన బాధ్యత అందరదీ
- నేతలు, శ్రేణులు సమన్వయంతో పని చేయండి
- జూబ్లీహిల్స్ లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం
- పార్టీ నేతలకు అధినేత కేసీఆర్ దిశా నిర్దేశం

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 23: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ రౌడీషీటర్‌కు టికెట్ ఇచ్చిందని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి హయాంలో తెలంగాణ గుల్ల అయిందని ఆక్షేపించారు. ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ కీలక నేతలతో కేసీఆర్ గురువారం సమావేశమయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. రెండు గంటలకు పైగా ఈ సమావేశం కొనసాగింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అనుసరించే వ్యూహాల మీద కేసీఆర్ చర్చించారు. బాధను దిగమింగుకుని ధైర్యంగా ఎన్నికను ఎదుర్కోవాలని సూచించారు. డివిజన్లవారీగా ఇప్పటివరకు జరిగిన ప్రచార సరళిని కేసీఆర్ అడిగి తెలుసుకున్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వ వ్యతిరేకతను ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ప్రజలలో వ్యతిరేకత ఉందని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ నేతలు సమన్వయంతో పనిచేయాలని

..:: మిగతా 2లో

కోర్టు తీర్పు రాగానే స్థానిక ఎన్నికలు

42 శాతం బీసీ కోటాకు కట్టుబడి ఉన్నాం.. సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పుల పరిశీలన

- 'ఇద్దరు పిల్లల నిబంధన' కూడా ఎత్తివేత
- ఇందుకోసం త్వరలో ఆర్డినెన్స్ జారీ
- 2026 నాటికి ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తి
- వచ్చే యేడాది చివరి నాటికి నీటిని అందిస్తాం
- నగరం నలుదిక్కులా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు
- కేబినెట్ భేటీ వివరాలను వెల్లడించిన 'పొంగులేటి'
- రాజకీయ లబ్ధి కోసమే నాపై బీఆర్ఎస్ ఆరోపణలు
- టెండర్లు కూడా పిలువలేదు రూ.500 కోట్ల అక్రమాలా!
- మీడియాతో ఆబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- కూతురు వ్యాఖ్యలపై సీఎంను కలిసి క్షమాపణ చెప్పాం
- వివాదం సమసిపోయిందన్న మంత్రి కొండా సురేఖ

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 23: 'స్థానిక ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే విషయంలో ప్రభుత్వం కట్టుబడి ఉంది. కోర్టు తీర్పులకనుగుణంగా ముందుకు వెళ్లాలని నిర్ణయించాం. శ్రీశైలం జలాశయం నుంచి నల్గొండ జిల్లాకు సాగు, తాగునీరు అందించేందుకు ఉద్దేశించిన ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గాన్ని 2026 నాటికి పూర్తి చేయాలని కేబినెట్ లో నిర్ణయించాం' అని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం సాయంత్రం కేబినెట్ సమావేశం జరిగింది. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను, చర్చించిన అంశాలను మంత్రి పొంగులేటి మంత్రులు కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, ఎంపీ బలరాంనాయక్‌తో కలిసి మీడియాకు వివరించారు. నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ తో ఇబ్బంది పడుతూ, సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గం ద్వారా వచ్చే యేడాది చివరి నాటికి నీటిని అందించాలని నిర్ణయించామన్నారు. స్థానిక సంస్థలలో

..:: మిగతా 2లో

సీజేఐ నియామక ప్రక్రియ ప్రారంభం

ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ పదవీ కాలం నవంబర్ 23న ముగియనుంది. తదుపరి సీజేఐ పేరును సూచించాలంటూ జస్టిస్ గవాయ్‌కు ప్రభుత్వం లేఖ రాసింది.

11

భారీగా దిగి వస్తున్న పసిడి ధరలు

ఇన్నాళ్లూ ఆకాశమే హద్దుగా పెరుగుతూ పోయిన గోల్డ్ రేట్లు కంప్లీట్ యూటర్న్ తీసుకున్నాయి. ఒక్కరోజులో తొమ్మిది వేలు పడిపోవడంతో బులియన్ మార్కెట్లో కాస్తంత రిలీఫ్ కనిపిస్తోంది.

11

మహాఘట్ బంధన్ సీఎం అభ్యర్థిగా తేజస్వీ యాదవ్

బిహార్ రాజకీయాలలో కొంత కాలంగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. ప్రతిపక్ష మహాఘట్‌బంధన్ గురువారం నాడు అధికారికంగా తన ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించింది.

11

రాజస్థాన్ కంకారియాలో బంగారు గని

భారత్‌లోని బంగారు గనులు అంటే ప్రతి ఒక్కరికి గుర్తొచ్చే మొదటి పేరు కర్ణాటకలోని కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ . కానీ, ఇప్పుడు మరో రాష్ట్రం పేరు తెరపైకి వస్తోంది. మరో రాష్ట్రంలో బంగారు గనులు, నిల్వలు బయటపడుతున్నాయి.

11

మా లక్ష్యం రూ.లక్ష కోట్ల పెట్టుబడులు

- లైఫ్ సైన్సెస్ లో 5 లక్షల మందికి ఉపాధి
- 2030 నాటికి కల్పించేలా 'రోడ్ మ్యాప్'
- త్వరలోనే 'కాంప్రహెన్సివ్ లైఫ్ సైన్సెస్ పాలసీ'
- తెలంగాణ అంటే భవిష్యత్తు, అవకాశాల ఖని
- 'ఆస్ బయోటెక్ 2025' సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు

ప్రతిపక్షం ప్రత్యేక ప్రతినిధి

మెల్ బోర్న్ (ఆస్ట్రేలియా), అక్టోబర్ 23: లైఫ్ సైన్సెస్‌లో 2030 నాటికి కొత్తగా రూ.లక్ష కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చి ఐదు లక్షల మందికి ఉపాధి కల్పించేలా రోడ్ మ్యాప్ సిద్ధం చేస్తున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి

..:: మిగతా 2లో

డీజీపీ ఆఫీసు వద్ద ఉద్రిక్తత

- ముట్టడికి బీజేపీ నేతల యత్నం
- రామచందర్‌రావు సహా పలువురి అరెస్ట్
- ఎంఐఎం ఆగడాలు మితిమీరి పోయాయి
- కాంగ్రెస్ ప్రభుత్వం వారికి సహకరిస్తోంది
- చర్యలు తీసుకోకపోతే తీవ్ర పరిణామాలు
- బీజేపీ స్టేట్ చీఫ్ రామచందర్‌రావు

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 23: బీజేపీ నేతలు గురువారం నాడు డీజీపీ కార్యాలయం ముట్టడికి ప్రయత్నించారు. దీంతో లక్డీకాపూల్ లోని డీజీపీ కార్యాలయం వద్ద భారీ ఉద్రిక్తత నెలకొంది. ఈ క్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు సహా బీజేపీ నేతలను పోలీసులు అరెస్టు చేశారు. ఇంకా మిగిలిన బీజేపీ నేతలను అసెంబ్లీ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. బుధవారం సోనూసింగ్‌పై కాల్పుల ఘటనను నిరసిస్తూ బీజేపీ ఆందోళన చేపట్టింది. బీజేపీ నాయకుల ఆందోళనతో అసెంబ్లీ వద్ద ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పోలీసులు బీజేపీ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ముందు జాగ్రత్తగా డీజీపీ కార్యాలయం వద్ద భద్రతను పెంచారు. ఈ సందర్భంగా మీడియాతో

..:: మిగతా 2లో

81 మంది, 135 నామినేషన్లు

- ఆమోదం తెలిపిన అధికారులు
- 81 మంది186 నామినేషన్ల తిరస్కరణ
- 17 గంటల పాటు సాగిన పరిశీలన ప్రక్రియ
- నిబంధనలకు విరుద్ధంగా ఉన్నవి తొలగింపు

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 23: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మూడు పార్టీల ప్రధాన అభ్యర్థులతోపాటు 81 మంది వేసిన 135 నామినేషన్లను అంగీకరించారు. మిగతా వాటిని వివిధ కారణాలతో తిరస్కరించారు. గత ఎన్నికలో విజయం సాధించిన మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో ఈ ఉపఎన్నిక అనివార్యమైంది. దీంతో ఈ స్థానాన్ని తామే దక్కించుకోవాలని గోపీనాథ్ భార్య సునితకు బీఆర్ఎస్ టికెట్

..:: మిగతా 2లో

ప్రజలు కోరుకుంటే పార్టీ పెడతాం

- నాకు కాదు ప్రజలకు మేలు జరగాలి
- ప్రజాభిప్రాయం తెలుసుకోవటానికే 'జనం బాట'
- 25 నుంచి 4 నెలల పాటు కొనసాగుతుంది
- యాదాద్రిలో జాగృతి అధ్యక్షురాలు కవిత

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 23: 'పార్టీ కావాలని ప్రజలు కోరుకుంటే తప్పకుండా పార్టీ పెడతాం. అందులో ఇబ్బందేమీ లేదు. ఏపీలో మూడు, తమిళనాడు లో రెండు ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. కేరళలో గల్లీకి ఒక పార్టీ ఉంది. పార్టీలు ఉండటం పెద్ద విషయం కాదు. వాటి వల్ల ప్రజలకు మేలు జరగాలి. నేను పార్టీ పెడితే నాకు లాభం కాదు. ప్రజలకు మేలు జరిగేందుకు ప్రయత్నిస్తా. ప్రజలు ఏం కోరుకుంటున్నారో తెలుసుకునేందుకు 'జనం బాట' ద్వారా వారిని కలిసేందుకు వెళ్తున్నాం' అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. గురువారం ఆమె యాదాద్రి లక్ష్మీనరసింహా స్వామిని

..:: మిగతా 2లో

దేశ రాజధాని ఢిల్లీలో ఎన్‌కౌంటర్

- నలుగురు 'సిగ్మా' గ్యాంగ్ స్టర్లు హతం
- బిహార్ ఎన్నికలలో హింసకు కుట్ర
- సమాచారం రావడంతో ఛేదించిన పోలీసులు

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 23: దేశ రాజధాని ఢిల్లీ నగరంలో గురువారం ఉదయం భారీ ఎన్ కౌంటర్ చోటు చేసుకుంది. బిహార్‌కు చెందిన ప్రమాదకర సిగ్మా గ్యాంగ్‌లోని నలుగురు గ్యాంగ్‌స్టర్‌లను ఢిల్లీ, బిహార్ పోలీసుల సంయుక్త ఆపరేషన్ లో

..:: మిగతా 2లో